క్లుప్తంగా

88 శాతం బొగ్గు ఉత్పత్తి

ఇల్లెందు: బొగ్గు ఉత్పత్తిలో ఇల్లెందు ఏరియా అగ్రస్థానంలో ఉందని, ఫిబ్రవరి నెలకు నిర్దేశించిన లక్ష్యం 5.17 లక్షల టన్నులకు గానూ 4.51 లక్షల టన్నులు బొగ్గు ఉత్పత్తిని చేసి 88 శాతం లక్ష్యం సాధించినట్టు ఏరియా జీఎం జాన్ ఆనంద్ అన్నారు. శనివారం ఇల్లెందులోని తన చాంబర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఫిబ్రవరి నెలలో సాధించిన ఉత్పత్తి, ఉత్పాదకతను ఏరియా వారి వివరాలను వెల్లడించారు. 1.74 లక్షల టన్నులు బొగ్గు రైలు మార్గం ద్వారా, 0.67 లక్షల టన్నులు రోడ్డు మార్గం ద్వారా ఆర్‌సీహెచ్‌పీ ద్వారా 1.33 లక్షల టన్నులు బొగ్గు బట్వాడ చేయటం జరిగిందన్నారు. ఫిబ్రవరి నెలలో 47 ర్యాకుల ద్వారా బొగ్గు రవాణా చేశామని వివరించారు. రక్షణతో కూడిన ఉత్పత్తిని వెలికి తీయాలని, అందుకు ఉద్యోగులు చిత్తశుద్ధితో కృషి చేయాలని సూచించారు. ఏరియాను అగ్రస్థానంలో ఉద్యోగులను, సూపర్‌వైజర్లను అధికారులను, యూనియన్ నాయకులను అభినందించారు.

వద్దిరాజును కలిసిన దిండిగాల

ఇల్లెందు: ఎంపీ వద్దిరాజు రవిచంద్రను గ్రంథాలయ కమిటీ మాజీ చైర్మన్, బీఆర్‌ఎస్ వ్యవస్థాపక సభ్యులు దిండిగాల రాజేందర్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. శనివారం హైదరాబాద్‌లోని వద్దిరాజు రవిచంద్ర స్వగృహంలో ఆయనను కలిసి శాలువతో సత్కరించారు.

ఎంఎంసీ తీసుకునే వారికి వయోపరిమితి పెంచాలి

సింగరేణి(కొత్తగూడెం): ఎంఎంసీ తీసుకునే వారి వయోపరిమితిని 61 సంవత్సరాలకు పెంచాలని సీఐటీయూ ప్రధాన కార్యదర్శి మందా నర్సింహారావు డిమాండ్ చేశారు. శనివారం కార్పొరేట్ కార్యాలయంలోని ఏజీఎం పర్సనల్ కోడురు శ్రీనివాస్‌రావుకు వినతిపత్రం అందజేశారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన ఏజీఎం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యకు పరిష్కార మార్గం చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వరరావు, నాగరాజు, సద్దాం హుస్సేన్, ఎండీ సుల్తానాబేగం, జగదీశ్వరీ, తిరుపతమ్మ, రాజేశ్వరి, కాంపెల్లి సీతా తదితరులు పాల్గొన్నారు.

ప్రొటోకాల్ పాటించని వారిపై చర్య తీసుకోవాలి

కొత్తగూడెంఅర్బన్: నియోజకవర్గంలో జరుగుతున్న అధికారిక కార్యక్రమాలను సీపీఐ నాయకులు సొంత కార్యక్రమాలుగా వాడుకుంటున్నారని, ప్రొటోకాల్ పాటించని అధికారులపై చర్యలు తీసుకోవాలని బీఎస్పీ పార్లమెంట్ ఇన్‌చార్జ్ యెర్రా కామేష్ అన్నారు. శనివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... నియోజకవర్గంలో ఎమ్మెల్యే పాల్గొంటున్న కార్యక్రమాల్లో ప్రొటోకాల్ పాటించడం లేదని, ప్రజాప్రతినిధులు ఉండాల్సిన వేదికలపై నాయకులను కూర్చోబెడుతున్నారన్నారు. నాయకులు సాయి, అసెంబ్లీ ఇన్‌చార్జ్ నాగుల రవికుమార్, అసెంబ్లీ ఉపాధ్యక్షుడు గుడివాడ రాజేందర్, రవిశంకర్, ధనుంజయ్ పాల్గొన్నారు.

మహిళలపై పెరుగుతున్న దాడులు

సింగరేణి(కొత్తగూడెం): మోదీ ప్రభుత్వం అధికారంలో మహిళలపై అత్యాచారాలు, దాడులు పెరిగిపోయాయని, మహిళా హక్కులను రాజ్యాంగ హక్కులను హరిస్తున్న బీజేపీ మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా పోరాడాలని పీఓడబ్ల్యూ నాయకురాలు బయ్యా శారద, పి.ఆదిలక్ష్మీ పిలుపునిచ్చారు. శనివారం కొత్తగూడెంలోని కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ... జాతీయ కమిటీ పిలుపులో భాగంగా ఈనెల 15 వరకు సదస్సులు నిర్వహించాలన్నారు. సంఘం ఉపాధ్యక్షులు కల్తి రాములమ్మ, కార్యదర్శి మోకాళ్ల సుగుణ, మల్లురు సుగుణ, నాగలక్ష్మీ, సంధ్య పాల్గొన్నారు.

నేడు పల్స్ పోలియో

సుజాతనగర్: పల్స్‌పోలియో కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని వైద్యాధికారి డాక్టర్ రమేష్ తెలిపారు. ఆదివారం నుంచి మూడు రోజుల పాటు నిర్వహించనున్న ఇందు కోసం మండల వ్యాప్తంగా 36 టీములు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

జూలూరుపాడు: పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ పీహెచ్‌సీ వైద్యులు, వైద్యసిబ్బంది, ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తల ఆధ్వర్యంలో జూలూరుపాడులో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పీహెచ్‌సీ డాక్టర్ తేజశ్వని మాట్లాడుతూ... బిడ్డకు రెండు పోలియో చుక్కలు ఇప్పించడం ద్వారా అంగవైకల్యం రాకుండా కాపాడవచ్చునన్నారు. పీహెచ్‌సీ సీహెచ్‌ఓ వి వెంకటేశ్వర్లు, హెచ్‌ఎస్ రత్నకుమార్, హెచ్‌వీలు సుభద్రమ్మ, రాధిక, హెల్త్ అసిస్టెంట్ కృష్ణ, ఫార్మసిస్టు సౌమ్య, ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

టేకులపల్లి: పల్స్ పోలియోకు మండలంలో ఏర్పాట్లు పూర్తి చేసినట్లు సులానగర్ పీహెచ్‌సీ వైద్యాధికారి కందుల దినేష్ తెలిపారు. పోలియో చుక్కల పంపిణీ కార్యక్రమంలో 231 మంది సిబ్బంది విధులు నిర్వహిస్తారని, ఎన్ని పనులున్నా తప్పనిసరిగా సమీపంలోని కేంద్రానికి వెళ్లి పోలియో చుక్కలు వేయించాలని కోరారు.

భక్తుల కొంగు బంగారం..

- కోరిన కోర్కెలు తీర్చే కోటమైసమ్మ తల్లి
- పాపకొల్లులో ఆలయానికి 500 ఏళ్లకు పైగా చరిత్ర

నేడు వార్షికోత్సవానికి ముస్తాబైన ఆలయం


శ్రీ కోటమైసమ్మతల్లి అమ్మవారు


పాపకొల్లులో శ్రీకోటమైసమ్మతల్లి ఆలయం

జూలూరుపాడు: భక్తుల కోరిన కోర్కెలు తీర్చే కాకతీయుల కాలం నాటి శ్రీ కోటమైసమ్మతల్లి మండలంలోని పాపకొల్లు గ్రామంలో కొలువై ఉంది. పాపకొల్లు వాసులే కాక శివారు గ్రామాల ప్రజలు తల్లిని ఇలవేల్పుగా కొలుస్తారు. 500 ఏళ్ల క్రితం స్వయంభూగా అమ్మవారు వెలిసినట్లు తెలుస్తుండగా.. ఎవరి శుభకార్యం జరిగినా తొలుత ఇక్కడ పూజలు చేయడం ఆనవాయితీగా వస్తోంది. ఈ ఆలయం ప్రాశస్త్యం ఎంత ఘనమైందో భక్తుల నమ్మకం కూడా అదే స్థాయిలో కొనసాగుతోంది. ఈ ఆలయంలో ఏటా ఆషాఢం, శ్రావణ మాసాల్లో బోనాల జాతర నిర్వహిస్తుండగా.. మంగళవారం, గురువారం, ఆదివారం అమ్మవారి దర్శనానికి భక్తులు బారులుదీరతారు.

ఇదీ ఆలయ చరిత్ర..

కాకతీయుల కాలంలో శ్రీ కోటమైసమ్మతల్లి ఆలయ నిర్మాణం జరిగిందని చెబుతారు. సుమారు 10 నుంచి 15 అడుగుల ఎత్తయిన మట్టి కోట ఉండేదని, ముఖద్వారం వద్ద స్వయంభూగా వెలిసిన శ్రీ కోటమైసమ్మతల్లి అమ్మవారిని ప్రతిష్ఠించినట్లు తెలుస్తోంది. ఆలయం వద్దే కాక ప్రస్తుతం పుట్టకోటగా పిలవబడుతున్న గ్రామంలోనూ మట్టి కోట నిర్మించినట్లు చెబుతున్నారు. మట్టి కోట శిథిలం కావడంతో 1967–1968 సంవత్సరంలో శ్రీ కోటమైసమ్మతల్లి అమ్మవారికి చిన్న గుడిని పాపకొల్లు గ్రామానికి చెందిన వ్యాపారి, గ్రామపెద్ద వందనపు ఎల్లయ్య నిర్మించారు. అంతకుముందే శ్రీ ఆంజనేయస్వామి విగ్రహం లభించగా, బచ్చల కోయగూడెంలో ప్రతిష్ఠించారు. ఇక 1972–1973లో శ్రీకోటమైసమ్మ తల్లి మూల విరాట్‌ను కదిలించి నూతన ఆలయం నిర్మించాలని భావించినా గ్రామ పెద్దలు ప్రయత్నాలు సఫలం కాలేదని తెలుస్తోంది. గ్రామపెద్దలు రోకటి వీరయ్య, రామిశెట్టి మల్లయ్య, బండి రాఘవయ్య, శ్రీనాథరాజు సీతయ్య తదితరుల ఆధ్వర్యంలో ఆలయాన్ని అభివృద్ధి చేయగా... రోకటి సురేష్ తదితరుల ఆధ్వర్యాన ఆలయాన్ని పునర్నిర్మించి 2016 మార్చి 3న ధ్వజస్తంభం ప్రతిష్ఠించారు. వైరా మాజీ ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్ స్వగ్రామం పాపకొల్లు కావడంతో ఆలయ అభివృద్ధికి ఆయన తనవంతుగా సహకరించారు.

నేడు ఆలయ వార్షికోత్సవం

శ్రీ కోటమైసమ్మతల్లి భక్త బృందం ఆధ్వర్యాన దాతల సహకారంతో ఆలయాన్ని పునర్నిర్మించాక ప్రతిష్ఠాపన 2016 మార్చి 3న జరగగా.. ఏటా ఇదే రోజు ఆలయ వార్షికోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా 9వ వార్షికోత్సవాన్ని ఆదివారం నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ప్రత్యేక పూజల అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించనున్నారు.

అమ్మవారికి మహిమాన్వితమైన శక్తులు...



ఎవరి ఇంట్లో శుభకార్యం జరిగినా అమ్మ వారిని తొలుత దర్శించుకోవడం ఆనవాయితీ. పూర్వకాలం నుంచే ఇతర జిల్లాల భక్తులు సైతం తల్లి దర్శనానికి వచ్చేవారని పెద్దలు చెబుతారు. ఏటా చైత్ర, వైశాఖం, ఆషాఢ, శ్రావణ, కార్తీక, మాఘ మాసాల్లో అమ్మవారి ఆలయంలో రద్దీ ఎక్కువగా ఉంటుంది.

– రామిశెట్టి సత్యనారాయణ, పాపకొల్లు

కోరిన కోర్కెలు నెరవేరుతాయి...



గ్రామస్తులే కాక పరిసర గ్రామాల ప్రజలు అమ్మవారిని దర్శించుకుంటారు. భక్తులు కోరిన కోర్కెలు తీరాక మొక్కులు చెల్లించుకుంటారు. ప్రతీ మంగళ, గురువారం, శుక్రవారం, ఆదివారం అభిషేకం, ప్రత్యేక పూజలు జరుగుతాయి. ఆషాఢం, శ్రావణంలో అమ్మవారికి భక్తులు బోనాలు సమర్పిస్తారు.

– సున్నం ఓంకారాచారి, ఆలయ పూజారి

ప్రతీ కుటుంబానికి పథకాలు అందేలా చర్యలు

- ఎమ్మెల్యే కూనంనేని


పాల్వంచరూరల్: మాట్లాడుతున్న ఎమ్మెల్యే కూనంనేని


సింగరేణి(కొత్తగూడెం): ఎమ్మెల్యేతో మాట్లాడుతున్న ఒలింపిక్ అసోసియేషన్ బాధ్యులు

పాల్వంచరూరల్: ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతీ కుటుంబానికి అందించేలా చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. మండల పరిధిలో శనివారం ఆయన పర్యటించి సీసీ రోడ్లు, డ్రెయినేజీలకు శంకుస్థాపన చేశారు. అనంతరం జరిగిన సభల్లో ఆయిన మాట్లాడారు. పల్లెపల్లెకు రహదారి సౌకర్యం కల్పించేందుకు ప్రణాళికను రూపొందించారని, తనపై నమ్మకంతో ఓట్లువేసి గెలిపించిన ప్రజలకు సకల సౌకర్యాలు కల్పించేంతవరకు విశ్రమించనని హామీ ఇచ్చారు. నిర్మాణంలో నాణ్యత లోపాలు ఉంటే ఉపేక్షించేదిలేదన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె.సాబీర్‌పాషా, జెడ్పీటీసీ బరపటి వాసుదేవరావు, తహసీల్దార్ వివేక్, ఎంపీడీఓ కె.విజయభాస్కర్‌రెడ్డి, డీఈ సత్యనారాయణ, మాజీ జెడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, సీపీఐ మండల కార్యదర్శి వినసెట్టి పూర్ణచందర్‌రావు, నాయకులు ఉప్పుశెట్టి రాహుల్, నాగరాజు, శ్రీనివాసరావు, వెంకన్న, సురేష్, గిరి, నాయకులు నాగ సీతారాములు, కొండం వెంకన్న, ఎంపీటీసీలు, అధికారులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

గృహజ్యోతి ప్రారంభం..

గృహజ్యోతి పథకాన్ని శనివారం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు యానంబైల్ గ్రామంలో ప్రారంభించారు. డీఈ నందయ్య, ఏడీఈ జె.లక్ష్మణ్, ఈఆర్‌ఓ ఏఓ లక్ష్మీ, ఏఈ రవీందర్, సబ్ ఇంజనీర్ రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్మారకస్థూపం ఏర్పాటుకు వినతి

సింగరేణి(కొత్తగూడెం): కొత్తగూడెంలో ఆటోడ్రైవర్ల స్మారక స్థూపం ఏర్పాటు చేయాలని తెలంగాణ ఆటోడ్రైవర్స్ యూనియన్(టీఏడీయూ) నాయకులు ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావును కోరారు. ఈ సందర్భంగా శనివారం వారు వినతిపత్రం అందజేశారు. టీఏడీయూ జిల్లా అధ్యక్షుడు ధర్మపురి నరేష్‌తో పాటు మర్రి కృష్ణ, మౌలాలి, బాబా జలీల్, లకావత్ రమేష్, మాధవరావు, మాటేటి వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగాల్లో రిజర్వేషన్ కల్పించాలి...

కొత్తగూడెంటౌన్: ఉద్యోగాల్లో క్రీడాకారులకు రిజర్వేషన్ కల్పించేలా ప్రభుత్వంతో చర్చించాలని జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ బాధ్యులు కోరారు. ఈ సందర్భంగా అసోసియేషన్ కార్యదర్శి కె.మహీధర్ ఆధ్వర్యాన ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుకు శనివారం వినతిపత్రం అందజేశారు. ఈమేరకు ఎమ్మెల్యే బదులిస్తూ జీఓ 5 అమలయ్యేలా ప్రభుత్వం, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.మల్లికార్జున్, నరేష్, ప్రవీణ్, శ్రీదర్, గుమలాపురం సత్యనారాయణ, కాశీ హుస్సేన్, మొగిలి పాల్గొన్నారు.

ల్యాబ్ టెక్నీషియన్ల సమస్యలు పరిష్కరించాలి


వినతిపత్రం అందజేస్తున్న అసోసియేషన్ సభ్యులు

పాల్వంచ/కొత్తగూడెంరూరల్: తెలంగాణాలోని మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ల సమస్యలను పరిష్కరించాలని టీఎంఎల్‌టీఏ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఎండి.నిజాముద్దీన్, బిలాల్, జిల్లా అధ్యక్షులు ఎబినేజర్‌లు కోరారు. శనివారం హైదరాబాద్‌లో పీఆర్‌సీ కమిటీ చైర్మన్ ఎన్.శివ శంకర్‌ను కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ల్యాబ్ టెక్నీషియన్ల పే స్కేల్‌ను పెంపుదల చేయాలని, గ్రేడ్ 2 అపాయిమెంట్ దగ్గర నుండి ప్రమోషన్‌లు లేకుండానే పదవీ విరమణ చేస్తున్నారన్నారు. రోగుల యొక్క అన్ని రకాల నమూనాలను సేకరించే సమయాల్లో నేరుగా విధులు నిర్వహిస్తుండటం వల్ల తాము అనారోగ్యాల భారిన పడి ప్రాణాలను కోల్పోయే ప్రమాదం కూడా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆప్తాబ్, జి.కోటేశ్వరరావు, ఎ.సతీశ్, బి.నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

వేసవి సెలవులు ప్రకటించాలి


ఇల్లెందు: ఆందోళన చేస్తున్న అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, సీఐటీయూ నాయకులు


పాల్వంచరూరల్: సీడీపీఓ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న అంగన్‌వాడీ టీచర్లు, వర్కర్లు

ఇల్లెందు: అంగన్‌వాడీ టీచర్లకు ఆయాలకు ఎండాకాలం సెలవులు ప్రకటించాలని అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్(సీఐటీయూ) జిల్లా అధ్యక్షురాలు ఈసం వెంకటమ్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం సీఐటీయూ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించి సీడీపీఓ లక్ష్మీప్రసన్నకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో తాళ్లూరి కృష్ణ, మరియ, ఫాతిమా, రాంబాయి, సంధ్య, కుమారీ, సుజాత, అరుణ, వెంకటమ్మ, శ్రీలత, రాంబాయి, సుబద్ర, సరిత, రాధ, రాజేశ్వరీ, సుజాత తదితరులు పాల్గొన్నారు.

పాల్వంచరూరల్: ప్రభుత్వ విద్యాసంస్థలకు ఇచ్చిన విధంగా అంగన్‌వాడీ స్కూళ్లకు ఒకపూటబడిని అమలుచేయాలని, అంగన్‌వాడీ టీచర్లకు, వర్కర్లకు వేసవి సెలవులు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఏ.జె.రమేష్ డిమాండ్ చేశారు. మండల పరిధి బసవతారకకాలనీలోగల సీడీపీఓ కార్యాలయం ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ టీచర్లు ధర్నా నిర్వహించి వినతిపత్రం అందజేశారు. జిల్లా ఉపాధ్యక్షులు దొడ్డ రవికుమార్, పట్టణ కార్యదర్శి కె.సత్య, అచ్చమ్మ, రమ్య, అచ్చి, శ్రీదేవి, ముంతాజ్, లక్ష్మీదేవి, నాగమణి, జయ, సావిత్రి, సుజాత, లక్ష్మీ, ప్రమీల పాల్గొన్నారు.

టేకులపల్లి: టేకులపల్లి ఐసీడీఎస్ ప్రాజెక్ట్ ఆఫీసు ఎదుట ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఏసీడీపీఓ అరుణకు వినతిపత్రం అందజేశారు. సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్, మండల కన్వీనర్ వీరన్న, నందిపాటి రమేష్, కొండపల్లి శకుంతల , సారమ్మ, రాధ, రాజేశ్వరి,జయశ్రీ, సుజాత పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పరామర్శ


నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే, నాయకులు

జూలూరుపాడు: మండలంలోని పడమటనర్సాపురం గ్రామానికి చెందిన లేళ్ల నవీన్‌రెడ్డి మాతృమూర్తి ఉషారాణి ఇటీవల మృతి చెందగా శనివారం బాధిత కుటుంబాన్ని ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ పరామర్శించారు. పరామర్శించిన వారిలో సొసైటీ చైర్మన్ లేళ్ల వెంకటరెడ్డి, మండలాధ్యక్షుడు మాలోత్ మంగీలాల్ నాయక్, ఎంపీటీసీ దుద్దుకూరి మధుసూధన్‌రావు, పుప్పాల నరసింహారావు, నున్నా కృష్ణయ్య, గోపాల్‌రెడ్డి, లేళ్ల రామిరెడ్డి, బానోత్ నవీన్ రాథోడ్, కిషన్ నాయక్, నర్వనేని పుల్లారావు, రామారావు, పాల్గొన్నారు.

ఘనంగా సైన్స్ ఫేర్


విద్యార్థులతో ఉపాధ్యాయులు

కొత్తగూడెంఅర్బన్: కొత్తగూడెంలోని ఎస్‌ఆర్‌డీజీ పాఠశాలలో శనివారం ఘనంగా సైన్స్ ఫేర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కొత్తగూడెం జోనల్ ఇన్‌చార్జ్ సతీష్ ప్రారంభించగా విద్యార్థుల ప్రదర్శలను ఆకట్టుకున్నాయి. ప్రిన్సిపాల్ తిరుమల్ రెడ్డి, ఉపాధ్యాయులు ఉన్నారు.

నేడు ఖమ్మంలో ప్రజాపంథా ప్రదర్శన

ఇల్లెందు: సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్(ప్రజాపంథా) విలీన మహాసభల సందర్భంగా శనివారం ఖమ్మంలో జరుగు బహిరంగసభను జయప్రదం చేయాలని ఎంఎల్ మాస్‌లైన్ (ప్రజాపంథా) ఇఫ్టూ జిల్లా కార్యదర్శి యాకుబ్ షావలీ కోరారు. శనివారం ఇల్లెందు జేకే సివిల్ ఓసీ, సోలార్, రైస్‌మిల్ మస్టర్ అడ్డాల వద్ద కార్మికులతో కలిసి పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కేంద్రంలోని బీజేపీ అనుసరిస్తున్న కార్మిక ప్రజా రైతు వ్యతిరేక విధానాలను తిరస్కరించాలని, కమ్యునిస్టు విప్లవ శక్తులు ఐక్యంగా ఉద్యమించాలని సూచించారు. ఈ సమావేశంలో నాయకులు శ్రీను, చారీ, రాజేశ్వరీ, మంజుల, లీల, తరుణ్, సైదా, నరేష్, సంజీవ్, బాలూ తదితరులు పాల్గొన్నారు.

ఐక్యత సభను జయప్రదం చేయండి

సింగరేణి(కొత్తగూడెం): మూడు విప్లవ పార్టీలు ఏకమవుతున్న నేపథ్యాన ఖమ్మంలో ఆదివారం నిర్వహించే భారీ ప్రదర్శన, సభను విజయవంతం చేయాలని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ భద్రాద్రి జిల్లా కార్యదర్శి కెచ్చెర్ల రంగారెడ్డి, మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య పిలుపునిచ్చారు. కొత్తగూడెంలోని పార్టీ కార్యాలయంలో శనివారం వారు మాట్లాడుతూ ఐక్యతా మహాసభల సందర్భంగా ఆదివారం ఖమ్మంలో భారీ ప్రదర్శన, సభ ఉంటాయని తెలిపారు. అలాగే, 4, 5వ తేదీల్లో ప్రతినిధుల సభ నిర్వహిస్తున్నామన్నారు. ఈ మేరకు జిల్లా నుంచి పెద్దసంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. నాయకులు మాచర్ల సత్యం, జాటోత్ కృష్ణ, బానోత్ ధర్మా, వై.గోపాలరావు, పెద్దబోయిన సతీష్ పాల్గొన్నారు.

మాజీ స్పీకర్ జయంతి


చుంచుపల్లి: నివాళులర్పిస్తున్న జెడ్పీ చైర్మన్ చంద్రశేఖరరావు, తదితరులు

చుంచుపల్లి: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాదరావు జయంతి సందర్భంగా శనివారం జిల్లా పరిషత్ కార్యాలయంలో జెడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖరరావు శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జిల్లా పరిషత్ సీఈఓ ప్రసూన రాణి, డిప్యూటీ సీఈఓ కె.చంద్రశేఖర రావు, బోడా గణేష్, భూక్యా రాంబాబు, కార్యాలయ సిబ్బంది, పాల్గొన్నారు.

కొత్తగూడెంఅర్బన్: కొత్తగూడెం మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మున్సిపల్ కమిషనర్ టి.శేషాంజన్‌స్వామి, వార్డు కౌన్సిలర్లు, కో–ఆప్షన్ మెంబర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

సింగరేణి(కొత్తగూడెం): సింగరేణి ప్రధాన కార్యాలయంలో శ్రీపాదరావు చిత్రపటానికి జీఎం వెల్ఫేర్ కట్టం బసవయ్య నివాళులర్పించారు. జీఎం హెచ్‌ఆర్‌డీ బిహెచ్ వెంకటేశ్వర్లు, విభాగాల జీఎంలు, ఐఎన్‌టీయూసీ జనరల్ సెక్రటరీ త్యాగరాజన్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

టేకులపల్లి: స్థానిక తహసీల్‌లో శ్రీపాదరావు చిత్ర పటానికి అధికారులు పూలమాల వేసి నివాళులర్పించారు. తహసీల్దార్ నాగభవాని, డీటీ ముత్తయ్య, ఆర్‌ఐలు రత్తయ్య, వెంకటేశ్వర్లు, రమేష్ ఉన్నారు.

నూతన చట్టం చేశాకే డీఎస్సీ నిర్వహించాలి

టేకులపల్లి: ఏజెన్సీ ఐదో షెడ్యూల్ ప్రాంతంలో జీఓ 3కి బదులు నూతన చట్టం చేయాలని, ఆ తర్వాతే మెగా డీఎస్సీ నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర ఆదివాసీ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మోకాళ్ల శ్రీనివాసరావు కోరారు. మండల కేంద్రంలో శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... చట్టప్రకారం ఏజెన్సీ ప్రాంతంలో స్థానికులకే ఉద్యోగావకాశాలు కల్పించాలన్నారు.

జూలూరుపాడు: ఏజెన్సీ ప్రాంత ఉపాధ్యాయ నియామకాలు స్థానిక గిరిజన అభ్యర్థులకు కల్పించాలని టీటీఎఫ్‌టీఎస్ మండలాధ్యక్షుడు ధరావత్ హనుమా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు మండలకేంద్రంలో ఆయన మాట్లాడారు.

ఆసియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో యేసుదాస్


సర్టిఫికెట్‌తో యేసుదాస్

పాల్వంచ: ఆసియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో పాల్వంచ కాంట్రాక్టర్స్ కాలనీ ఇండియా పెంతకోస్తు చర్చ్ ఆఫ్ గాడ్ పాస్టర్ మర్రి యేసుదాస్‌కు చోటు లభించింది. ఇటీవల విజయవాడకు చెందిన హల్లేల్ మ్యూజిక్ పాఠశాల వ్యవస్థాపకులు దండింగి ఆగస్టీన్ ఆధ్వర్యాన సికింద్రాబాద్‌లో నిర్వహించిన ఈవెంట్‌లో 300 మంది ఎలక్ట్రికల్ కీ బోర్డును గంట పాటు వాయిస్తూ పాటలు పాడారు. ఈ ఈవెంట్ రికార్డుల్లోకెక్కగా బృందంలో ఉన్న యేసుదాస్‌కు సైతం సర్టిఫికెట్ లభించింది.

మహిళలకు ఆటల పోటీలు

ఇల్లెందు: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సింగరేణి మహిళా ఉద్యోగులకు, ఉద్యోగుల కుటుంబాల మహిళలకు శనివారం పట్టణంలోని సింగరేణి హైస్కూల్‌లో ఆటల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పర్సనల్ ఆఫీసర్ సాయి స్వరూప్, హెచ్‌ఎం సుధాకర్, సేవా కార్యదర్శి విజయ, మహిళా ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతలు చేపట్టిన సీఐ


సీఐ వెంకటేశ్వర్లు

కొత్తగూడెం రూరల్: లక్ష్మీదేవపల్లి సీఐగా ఆర్.వెంకటేశ్వర్లు శనివారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు ఆయనకు స్వాగతం పలికారు.

సెంట్రల్ లైటింగ్‌కు ట్రయల్ రన్

సాక్షి ఎఫెక్ట్..


సెంట్రల్ లైట్ల వెలుగులు

జూలూరుపాడు: మండల కేంద్రం జూలూరుపాడులో శనివారం సెంట్రల్ లైటింగ్ వెలుగులకు అధికారులు ట్రయల్ రన్ నిర్వహించారు. నాలుగు నెలలు గడిచినా ఇంత వరకు ప్రారంభించకపోవడంతో 'సెంట్రల్ లైట్లు వెలిగేదెన్నడు' అనే కథనం శుక్రవారం ప్రచురితమైంది. దీనికి స్పందించిన అధికారులు ట్రయల్ రన్ నిర్వహించామన్నారు. ఈ సందర్భంగా ఎంపీఓ తోట తులసీరామ్ మాట్లాడుతూ.. త్వరలో లైట్లు ప్రారంభించనున్నట్టు తెలిపారు.

ప్రతీ హామీ పక్కాగా అమలు..

- ఎమ్మెల్యే కోరం కనకయ్య
- గృహజ్యోతి పథకం ప్రారంభం


ఇల్లెందు: జీరో బిల్లు అందజేస్తున్న చైర్మన్ డీవీ


టేకులపల్లి: జీరో బిల్లు రశీదు అందజేస్తున్న ఎమ్మెల్యే కోరం కనకయ్య

టేకులపల్లి: కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ప్రతీ హామీని పక్కాగా అమలు చేస్తామని ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. మండలంలోని కుంటల్లలో శనివారం గృహజ్యోతి పథకాన్ని ప్రారంభించి జీరో బిల్లు తీసి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మిగిలిన పథకాల్ని కూడా అతి త్వరలో నెరవేరుస్తామన్నారు. ఈ కార్యక్రమానికి విద్యుత్ శాఖ ఏడీ ప్రభాకర్ రావు, ఏఈలు హట్కర్ దేవా, బుజ్జి కన్నయ్య, సబ్ ఇంజనీర్ ప్రసాద్, లైన్‌మెన్‌లు, మీటర్ రీడర్లు రాము, శివాజీ, అనిల్, నాయకులు కోరం సురేందర్, మోకాళ్ల పోషాలు, ఈది గణేష్, ఇస్లావత్ రెడ్యా నాయక్, మధు రెడ్డి, మూడు సంజయ్, హరి, సర్దార్, రవి, అర్జున్ రావు, పూర్ణచంద్రరావు పాల్గొన్నారు

ఇల్లెందు: ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి అమలు చేస్తున్న గృహజ్యోతి పథకం వల్ల ఎంతో ప్రయోజనం ఉందని మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు తెలిపారు. శనివారం విద్యుత్ శాఖ సబ్ డివిజన్ ఇంజనీరింగ్ అధికారి కోటేశ్వర రావు ఆధ్వర్యంలో పట్టణంలోని వెంగళరావు నగర్‌లో జీరో బిల్ రశీదులు అందజేశారు. ఈ సందర్భంగా ఏడీఈ కోటేశ్వరరావు మాట్లాడుతూ ఉచిత కరెంటును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎవరికైనా జాబితాలో పేరు నమోదురానట్లయితే ఎంపీడీఓ, మున్సిపల్ కార్యాలయంలో ఆధార్, రేషన్‌కార్డు, విద్యుత్ బిల్లుతో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఏఓ గోవర్ధన్, విద్యుత్ శాఖ ఉద్యోగులు ఉన్నారు.

సుజాతనగర్: విద్యుత్ వినియోగదారులకు విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో శనివారం జీరో బిల్లులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈ కిషన్, సిబ్బంది సబ్ ఇంజనీర్ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఇల్లెందురూరల్: రాష్ట్ర ప్రభుత్వం గృహ జ్యోతి పథకంలో భాగంగా వినియోగదారులకు జీరో బిల్లును ట్రాన్స్‌కో ఏడీఈ కోటేశ్వరరావు మండలంలోని చల్లసముద్రంలో అందజేశారు. తాటి భిక్షం, సలీం, నాగుల్ మీరా, కుర్ర శ్రీను, సట్ల శ్రీనివాస్, బుచ్చయ్య, కోటేశ్వరరావు పాల్గొన్నారు.


సుజాతనగర్‌లో..


ఇల్లెందురూరల్: జీరో బిల్లు రశీదు అందజేస్తున్న ఏడీఈ కోటేశ్వరరావు, నాయకులు